మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పల్లా పరామర్శ

బచ్చన్నపేట/జనగామరూరల్, జనవరి 21 : బచ్చన్నపేట మండలంలోని నారాయణపూర్‌కు చెందిన మాజీ సర్పంచ్ కాళ్ల రవి తండ్రి రామయ్య మంగళవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఇటికాలపల్లిలో జేరిపోతుల అంజయ్య తల్లి బాలసిద్దవ్వ మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి, నాయకులు బావండ్ల కృష్ణంరాజు ఉన్నారు. జనగామ మండలం పెంబర్తిలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు చినబోయిన నర్సయ్య కుమారుడు రాజు గాయపడి విశ్రాంతి తీసుకుంటుండగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. వడ్లకొండకు చెందిన మాజీ వార్డు సభ్యుడు గంగు శ్రీనివాస్‌రెడ్డి తల్లి లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా మృదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనగామ మార్కెట్ మాజీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, నాయకులు పెద్ది రాజిరెడ్డి, పాశం రాజు, మూల రవి, కొండబోయిన రాజు యాదవ్, జహీర్, గజ్జెల నర్సిరెడ్డి, ముస్తాల దయాకర్ పాల్గొన్నారు.

నీలిమ దవాఖానలో కిడ్నీబాధితుడికి ఉచిత వైద్యం

బచ్చన్నపేట మండలం నాగిరెడ్డిపల్లికి చెందిన కంసాని ఎల్లారెడ్డి కిడ్నీ, లివర్ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతూ నీలిమా ఆసుపత్రిలో చేరగా డాక్టర్లు వెంటిలేటర్లతో చికిత్స అందించారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి బాధితుడితో మాట్లాడి ఆరోగ్యం వివరాలు తెలుసుకున్నారు. 18 రోజుల్లో రూ.16 లక్షలు వైద్య ఖర్చులైనా నీలిమా దవాఖాన వైద్యులు ఉచితంగా చికిత్స అందించారని ఎల్లారెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే పల్లాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

'పది'లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి : కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, జనవరి 21 : పదో తరగతి వార్షిక పరీక్షల్లో జిల్లా విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో డీఈవో రమేశ్‌తో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్టడీ అవర్స్‌లో విద్యార్థులను అన్ని సబ్జెక్టులపై సాధన చేయించాలని కోరారు. ప్రతిరోజు స్లిప్ టెస్టులు నిర్వహించి, చదువులో వెనకబడిన సబ్జెక్టుపై మరింత శ్రద్ధకనబర్చేలా తర్ఫీదు ఇవ్వాలని పేర్కొన్నారు. ఫిబ్రవరి 3న జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు మాక్ టెస్టులు నిర్వహిస్తామని, ఉపాధ్యాయులు, విద్యార్థులు రెగ్యులర్‌గా హాజరుకావాలని సూచించారు. ఈ సమావేశంలో జీసీడీవో గౌసియా బేగం పాల్గొన్నారు.

సాల్వాపూర్ ఉన్నత పాఠశాలలో స్వయంపాలన

బచ్చన్నపేట, జనవరి 21 : మండలంలోని సాల్వాపూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. జిల్లా విద్యాధికారిగా నవదీప్, ప్రధానోపాధ్యాయుడిగా సిరి, ఉపాధ్యాయులుగా తేజస్వినీ, వైష్ణవి, పూజిత, అశ్విని, చరణ్ వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మధుకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రాజ్‌కుమార్, భాస్కరాచారి, ఇమామ్, అలీ, స్నేహలత, భాస్కర్‌బాబు, ఎస్ఎంసీ చైర్మన్ తన్నీరు వెంకటేశ్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

రఘునాథపల్లి, జనవరి 21 : మండల కేంద్రానికి చెందిన మల్కాపూర్ మహేందర్ ఇటీవల తాటిచెట్టుపై నుంచి పడి మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతుడి కుటుంబానికి మంగళవారం అమెరికాలోని కౌండిన్య అసోసియేషన్ నేతృత్వంలో రూ.20 వేలు ఆర్థిక సాయం అందించారు. కల్లుగీత కార్మిక సంఘం మండల కార్యదర్శి వెంకటమల్లయ్య, నాయకులు కల్లెపు శ్రీనివాస్, వెంకటేష్, రాజయ్య, రాజు, రవి, శ్రీనివాస్, సమ్మయ్య, లక్ష్మయ్య, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

బడిబయట పిల్లల గుర్తింపునకు సర్వే

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 21 : బడి బయట ఉన్న 6 నుంచి 19 ఏళ్లలోపున్న బాలలను గుర్తించి విద్య అందించేందుకు ఉద్దేశించిన సర్వే ఈ నెల 25వ తేదీ వరకు కొనసాగిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని దళితవాడలో చేపట్టిన సర్వేను ఆయన పరిశీలించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు చదువుకోవాలన్నారు. దీనిపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య, హెచ్ఎంలు సంపత్, జయమ్మ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LOSS OF PASSPORT

★ I, NITESH MUNDADA, S/o VENUGOPAL MUNDADA, R/o H.No. 8-4-71, Sri Krishna Colony, Station Road, WARANGAL Dist., TG, have Lost the Passport bearing No. B3795251. while travelling from my house to Polavari Street, Girmajipet by bike. If anyone is found, please inform me at the above address and contact M: +91 99083 50505
NTW-17465

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

కొత్తపల్లిలో పశువైద్య శిబిరం

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 21 : మండలంలోని కొత్తపల్లిలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ రఘుబాబు మాట్లాడుతూ పశు వైద్య శిబిరాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పశువైద్యాధికారి మౌనిక, డీఆర్‌జీ కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి జైలు

దేవరుప్పుల, జనవరి 21: మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి నాలుగు రోజులు జైలు శిక్ష విధిస్తూ జడ్జి ఆదేశించారు. ఎస్సై సృజన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలో ఈ నెల 9న పోలీసులు వాహన తనిఖీలు చే పట్టారు. రఘునాథపల్లి మండలం కంచనపల్లికి చెందిన గొంగళ్ల కృష్ణ మద్యం తాగి త్రిబుల్‌రైడ్‌లో బైక్ నడుపడంతో పోలీసులు ప్రశ్నించారు. దీంతో అతడు దురుసుగా ప్రవర్తించడంతో కేసు నమోదు చేసి జనగామ కోర్టులో హాజరుపర్చారు. న్యాయమూర్తి విచారించి కృష్ణకు నాలుగు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరుగుతాయని పేర్కొన్నారు. నిబంధనలు పాటించకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

లింగాలఘనపురంలో అధికారులను నిలదీస్తున్న ప్రజలు

గండిరామవరం గ్రామసభలో స్థానికుల ఆగ్రహం

పెంబర్తిలో బాల్దె సిద్దిలింగంను అడ్డుకుంటున్న సీఐ

దేవరుప్పులలో మాట్లాడుతున్న ఎంపీడీవో

రసాభాసగా ప్రజాపాలన గ్రామసభలు

- లబ్ధిదారుల జాబితాలో అనర్హుల పేర్లు
- శ్రీమంతులకు పథకాలంటూ మండిపాటు
- అధికారుల ఇష్టారాజ్యంపై ప్రజల ఆగ్రహం
- పంట రుణమాఫీ, రైతుభరోసాపై నిలదీత

అయ్యంగారిపల్లిలో అధికారులను ప్రశ్నిస్తున్న రైతులు

కూనూరులో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

మీదికొండలో అధికారులను ప్రశ్నిస్తున్న ప్రజలు

లింగాలఘనపురం/నర్మెట/జనగామరూరల్/ దేవరుప్పుల/స్టేషన్‌ఘన్‌పూర్/జఫర్‌గఢ్/పాలకుర్తి, జనవరి 21 : అర్హులకు సంక్షేమ పథకాల పేర రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గ్రామాల్లో నిర్వహించిన సర్వే తప్పులతడకగా కొనసాగిందంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనర్హులకు పథకాలు అందించేలా జాబితాలు రూపొందించారని నిరసన వ్యక్తం చేశారు. దీంతో తొలిరోజు మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలు రసాభాసాగా కొనసాగాయి. లింగాలఘనపురం మండల కేంద్రంతోపాటు బండ్లగూడెంలో ఎంపీడీవో జలేంధర్‌రెడ్డి, వనపర్తిలో తహసీల్దార్ రవీందర్, చీటూరులో ఏవో వెంకటేశ్వర్లు, సిరిపురం,నాగారంలో పీఆర్ఏఈ శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లపై సభలను చేపట్టారు. పథకాల ఎంపికలో అర్హులకు అన్యాయం జరిగిందని లింగాలఘనపురంలో జరిగిన సభలో అధికారులను ప్రజలు నిలదీశారు. రైతులకు రూ.2 లక్షల పంట రుణం మాఫీ కాలేదని, రైతుభరోసా ఎప్పుడిస్తారని నిలదీశారు. ఇందిరమ్మ ఇళ్లకు ఎంపిక చేసిన 140 మందిలో, ఇందిరమ్మ ఆత్మీయభరోసాలో ఎంపికచేసిన 68 మందిలో సగం మంది అనర్హులేనని మండిపడ్డారు. ఈ క్రమంలో ఎంపీడీవో జలేంధర్‌రెడ్డి ప్రజలను శాంతింప చేసేందుకు యత్నించినా పరిస్థితి అదుపులోకి రాలేదు.

అర్హులందరికీ పథకాలు : అదనపు కలెక్టర్

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ అన్నారు. లింగాలఘనపురం సభలో ఆయన మాట్లాడుతూ జాబితాలో పేర్లు రానివారు మళ్లీ దరఖాస్తు చేయాలని, ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, ఏఈవో స్పందన, సొసైటీ చైర్మన్ మల్ల శ్రీశైలం, ఏఎంసీ డైరెక్టర్ నీలం మోహన్ పాల్గొన్నారు.

గండిరామవరంలో అధికారులపై ఆగ్రహం

నర్మెట మండలంలోని గండిరామవరంలో జరిగిన గ్రామసభలో అధికారులపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అనర్హులున్నారని, అధికారులు సర్వే చేయకుండా తమ ఇష్టానుసారంగా జాబితా రూపొందించారని మండిపడ్డారు. ఈ క్రమంలో ఎస్సై నగేశ్ గ్రామస్తులను నచ్చజేప్పేందుకు యత్నించారు. ఎంపీడీవో అరవింద్ మాట్లాడుతూ అర్హులు మళ్లీ దరఖాస్తు చేయాలని సూచించారు. కన్నెబోయినగూడెం, బొమ్మకూర్‌లో జరిగిన గ్రామ సభల్లో తహసీల్దార్ రామానుజాచారి మాట్లాడుతూ సంక్షేమ పథకాల జాబితాలో పేర్లు రానివారు మళ్లీ దరఖాస్తు చేయాలని సూచించారు.

అర్హులకు అందని పథకాలపై నిలదీత

జనగామ మండలంలోని పెంబర్తి, యశ్వంతాపూర్, పెద్దరాంచర్ల, అడవికేశ్వాపూర్, చౌడారం, శామీర్‌పేట, గోపరాజుపల్లిలో జరిగిన గ్రామ సభల్లో తప్పుల తడకగా లబ్ధిదారుల లిస్టు ఉండడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హుల పేర్లు జాబితాలో లేవని జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం నిరసన తెలిపారు. దీనిపై అధికారులను ప్రశ్నించడానికి స్టేజీపైకి వెళ్తుండగా జనగామ అర్బన్ సీఐ దామోదర్ రెడ్డి అడ్డుకున్నారు. దీంతో ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. పేర్లు లేకుంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించగా, పలువురు మళ్లీ దరఖాస్తు చేశారు.

జాబితాలో అనర్హుల పేర్లపై ఆగ్రహం

స్టేషన్‌ఘన్‌పూర్ మండలం పాంనూర్, కొత్తపల్లి, మీదికొండ, తాటికొండ, విశ్వనాధపురంలో జరిగిన గ్రామసభలో ప్రజలు సమస్యలపై అధికారులను ప్రశ్నిం చారు. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాలో అనర్హులకు అవకాశమిచ్చారని మండిపడ్డారు.

సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

జఫర్‌గఢ్ గ్రామ సభలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియ అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు కాని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరోవైపు లబ్ధిదారుల పేర్లు చదువుతుండగానే రోహిత్‌సింగ్ వెళ్లిపోయారు. కూనూరు, తీగారం, ఒబులాపూర్, అలియాబాద్ గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో మండల స్పెషలాఫీసర్ రాధాకృష్ణ, ఎంపీడీవో సుమన్, తహసీల్దార్ శంకరయ్య, ఏవో కర్ణాకర్‌రెడ్డి, ఆర్ఐ అనిల్‌బాబు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల కోసమే డ్రామా

స్థానిక సంస్థల ఎన్నికలు సమీపించడంతోనే అధికార పార్టీ నేతలు ప్రజాపాలన గ్రామ సభల పేర డ్రామా చేస్తున్నారని పలువురు మండిపడ్డారు. పాలకుర్తి మండలం అయ్యంగారిపల్లి, కొండాపురం, తీగారం, లక్ష్మీనారాయణపురం, పెద్ద తండా(బీ), భీక్యానాయక్ తండా, నారబోయిన గూడెం, మైలారంలో గ్రామ సభలు నిర్వహించారు. అయ్యంగారిపల్లి సభకు డీఆర్‌డీవో వసంత హాజరయ్యారు. రైతులు ముస్కు కర్ణాకర్ ఆధ్వర్యంలో రైతుల రుణాలు మాఫీ కాలేదని, రైతు భరోసాలో కోతలు పెట్టొద్దని, కోళ్లఫాంలకు సైతం సాయం అందించాలని పెద్ద ఎత్తున నినదించారు. కొండాపురంలో లావుడ్యా దేవేందర్, గడ్డం కిరణ్ ఆధ్వర్యంలో మండిపడ్డారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలని తహసీల్దార్ శ్రీనివాస్‌ను నిలదీశారు. ఓ దశలో బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల మధ్య గొడవకు దారి తీయగా, ఎస్సై దూలం పవన్‌కుమార్ జోక్యం చేసుకుని శాంతింప జేశారు. ఎంపీడీవో ఆవుల రాములు, ఎంపీవో రవీందర్,నాయబ్ తహసీల్దార్ వేణు, ఆర్ఐ రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసినా ఇల్లు మంజూరు కాలే..



నేను 2024 జనవరి 3న నిర్వహించిన ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇల్లుకోసం దరకాస్తు చేసుకున్నా. మాది పేద కుటుంబం. అన్ని అర్హతలున్నా నాకు ప్రభుత్వ పథకాలు రావడం లేదు. గతంలో దరఖాస్తు చేస్తే ప్రజాపాలనలో రశీదు ఇచ్చారు. ఇటీవల సర్వే చేశారు. అయినా ఇల్లు మంజూరు కాలేదు. ఉన్నోళ్లకు అన్ని ఇస్తున్నరు.

–ఓడపెల్లి రజిత, లింగాలఘనపురం

పంట రుణాలు మాఫీ కాలేదని రైతుల నిరసన

దేవరుప్పుల మండల కేంద్రంతోపాటు ధర్మాపురం, నీర్మాల, కడవెండి, మాధా పురం, చినమడూరులో గ్రామ సభలు జరిగాయి. ఇంటి పేర్లు లేకుండా లబ్ధిదారుల జాబితా చదవడంతో ప్రజలు అయోమయానికి గురయ్యారు. తమకు పంట రుణమాఫీ కాలేదని పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇళ్లు లేని పేదలు గ్రామాల్లో పెద్ద సంఖ్యలో ఉన్నందున అందరికీ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ బిల్లు మాఫీ కోసం, వంటగ్యాస్ సబ్సిడీ కోసం దరఖాస్తు చేసినా ఫలితం లేదని పలువురు తెలిపారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నేతలు చెప్పిన ఆరు గ్యారెంటీలు అమలు కావడంలేదని ప్రశ్నించగా అధికారులు సమాధానం ఇవ్వలేక వెనుదిరిగారు.

జనగామలో 'నామ్ కే వాస్తే'గా వార్డు సభలు

జాబితాలో పేర్లు రాకుంటే అర్హుల నుంచి మళ్లీ దరఖాస్తుల స్వీకరణ

వార్డు సభలో స్థానికులతో కౌన్సిలర్ పగిడిపాటి సుధా సుగుణాకర్‌రాజు

జనగామ చౌరస్తా, జనవరి 21 : జనగామ పట్టణంలోని 1, 2, 3, 4, 5, 6, 7 వార్డుల్లో తొలిరోజు వార్డు సభలు 'నామ్ కే వాస్తే'గా జరిగాయి. అధికారులు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఉదయం 9 గంటలకు అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వార్డు సభలను ప్రారంభించారు. తొలుత ప్రభుత్వ సందేశాన్ని అధికారులు చదివి వినిపించారు. అనంతరం కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్), ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన వారి పేర్ల జాబితాను ఆయా వార్డుల్లో చదివి వినిపించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారి పేర్ల ఆధారంగా, రేషన్ కార్డులకు కుల గణన సర్వే ప్రామాణికంగా రూపొందించిన జాబితాను అధికారులు బహిర్గతపర్చారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో తొలి ప్రాధాన్యతగా ఖాళీ స్థలం కలిగి ఉన్న లబ్ధిదారులకు రూ.5 లక్షల సాయం అందించడానికి ప్రభుత్వం పట్టణంలో ఉన్న మొత్తం 30 వార్డుల్లో వార్డుకు ఐదుగురు చొప్పున లబ్ధిదారులను ఎంపిక చేస్తారనే చర్చ చక్కర్లు కొడుతున్నది. ఆ ఐదుగురిలో కూడా కాంగ్రెస్ నేతలు చెప్పిన వారికే పథకం వర్తిస్తుందని అటు కాంగ్రెస్ నుంచి మాటలు బాహటంగానే వినిపిస్తున్నాయి. ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత కార్డు పథకాల జాబితాలో పేర్లు రాలేదని ఆవేదన చెందిన ప్రజల నుంచి మళ్లీ కొత్తగా అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. కానీ ఆ దరఖాస్తులు స్వీకరించినట్లుగా ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు ప్రజలకు అధికారులు జారీ చేయలేదు. ప్రజాపాలన, మీ–సేవా కేంద్రాల ద్వారా ఇప్పటికే పలుమార్లు దరఖాస్తు సమర్పించినా కూడా పథకాల జాబితాలో తమ పేర్లు రాలేదని, ఇప్పుడు తెల్ల కాగితంపై మేం రాసిచ్చిన దరఖాస్తులను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంటుందా? అనే అనుమానాన్ని పలువురు వ్యక్తం చేశారు. అదేవిధంగా అధికారులు వెల్లడించిన షెడ్యూల్ ప్రకారం సాయంత్రం 5 గంటల వరకు వార్డు సభలు నిర్వహించాల్సిన అధికారులు జిల్లా కలెక్టర్‌తో సాయంత్రం 4 గంటలకు సమావేశం ఉందని చెబుతూ మధ్యాహ్నం 1.45 గంటలకే అర్ధాంతరంగా సభను ముగించారు. 2, 3వ వార్డులో జరిగిన వార్డు సభ సందర్భంగా ఆయా వార్డుల కౌన్సిలర్లు వాంకుడోత్ అనిత, పగిడిపాటి సుధా సుగుణాకర్‌రాజు అధికారులు వెల్లడించిన జాబితాపై అసహనం వ్యక్తం చేశారు. అర్హుల కన్నా అనర్హులనే ఎక్కువ సంఖ్యలో జాబితాలో చేర్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు నచ్చిన వారి పేర్లను మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జాబితాలో చేర్చారని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే పూర్తి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రామగళ్ల అరుణ విజయ్ కుమార్, వాంకుడోత్ అనిత, పగిడిపాటి సుధా సుగుణాకర్‌రాజు, మంత్రి సుమలత, దేవరాయ నాగరాజు, వంగాల కల్యాణి మల్లారెడ్డి, మల్లవరం అరవింద్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు బండ యాదగిరిరెడ్డి, మాజీ కౌన్సిలర్ కన్నారపు ఉపేందర్, రాజు రోడ్రిక్స్, మచ్చ కుమార్, తాళ్లపల్లి సురేశ్, మోతె ఐలయ్య, ఉల్లెంగుల సాయిలు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ : కలెక్టర్

శామీర్‌పేటలో మాట్లాడుతున్న కలెక్టర్

జనగామ రూరల్, జనవరి 21 : లబ్ధిదారుల ఎంపిక నిరంతరం కొనసాగే ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా అన్నారు. మంగళవారం మండలంలోని శామీర్‌పేటలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో భూమిలేని వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12 వేలు అందిస్తారని తెలిపారు. రైతుభరోసాలో ఎకరాకు ఏడాదిలో రూ.12 వేలు ఇస్తామన్నారు. వ్యవసాయానికి యోగ్యంగాలేని భూములకు ఇది వర్తించదన్నారు. కొత్తరేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో పేర్లు రానివారు మళ్లీ దరఖాస్తు చేస్తే పరిశీలించి అర్హులైతే మంజూరు చేస్తామన్నారు. జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, ఎంపీడీవో సంపతకుమార్ పాల్గొన్నారు.

మృతదేహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మృతురాలి కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

దేవరుప్పుల, జనవరి 21: మండలంలోని సింగరాజుపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు అన్నారపు యాదగిరి తల్లి అన్నారపు మారమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న పార్టీ మండల నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ మండల నాయకుడు పల్లా సుందరరాంరెడ్డి, బస్వ మల్లేశ్, మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ గోపాల్దాస్ మల్లేశ్, గ్రామ ఇన్‌చార్జి జోగు సోమనర్సయ్య, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి తదితరులు పరామర్శించారు.

లబ్ధిదారుల జాబితాలో అనర్హులకే పెద్దపీట

జనగామ చౌరస్తా, జనవరి 21 : కొత్త ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాల జాబితాలో అధికారులు అనర్హులకే పెద్దపీట వేశారని మాదిగ మేధావుల ఫోరం జిల్లా అధ్యక్షుడు యాసారపు కరుణాకర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజాపాలన, మీ–సేవ కేంద్రాల ద్వారా ఇప్పటికే పలుమార్లు దరఖాస్తు చేసుకున్న ఆశావాహులకు ఆయా పథకాల జాబితాలో అధికారులు చోటు కల్పించకపోవడం సరైంది కాదని పేర్కొన్నారు. గ్రామ/వార్డు సభల ద్వారా ప్రజలను మరోసారి దరఖాస్తు చేసుకోవాలని చెప్పడం విడ్డూరంగా ఉందని ఆయన తెలిపారు. ధనవంతులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, ప్రభుత్వ పింఛన్ దారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల జాబితాలో చోటు కల్పించి, అర్హులైన నిరుపేదలకు మొండి చెయ్యి చూపించారని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లాలో అర్హులైన ప్రతిఒకరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే విధంగా అధికారులు కృషి చేయాలని కరుణాకర్ డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలు

లింగాలఘనపురం, జనవరి 21 : జనగామ – సూర్యాపేట జాతీయ రహదారిపై మండలంలోని నెల్లుట్ల ఆర్టీసీ కాలనీ సమీపంలో మంగళవారం రాత్రి ఆర్టీసీ బస్సు, ఆటో ఢీకొన్న ఘటనలో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుల కథనం ప్రకారం .. నెల్లుట్ల నుంచి జనగామ వైపు వెళ్తున్న కారును డ్రైవర్ రోడ్డు పక్కన నిలిపి మూత్రవిసర్జకు వెళ్లాడు. ఇదే సమయంలో జనగామ వైపు బైక్‌పై వెళ్తున్న వ్యక్తి కారును ఢీకొట్టారు. దీంతో కారులోని వ్యక్తులు, ద్విచక్ర వాహనదారుతో గొడవకు దిగారు. ఈ నేపథ్యంలో తొర్రూరు నుంచి జనగామకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు వారిని ఓవర్ టెక్ చేసి ఎదురుగా వస్తున్న ఆటోను గమనించక ఢీకొట్టాడు. దీంతో ఆటో డ్రైవర్ బాయిని రాంబాబు తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆటోలో ప్రయాణిస్తున్న లింగాలఘనపురం, గుమ్మడవెల్లి గ్రామాల విద్యార్థులు గువ్వల అర్చన, ఎడ్ల మణి , బెజ్జం శివప్రసాద్, కేమిడి నిఖితకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు బాధితులను చికిత్స కోసం దవాఖానకు తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అర్హులందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి వినయ్‌కృష్ణారెడ్డి

గోవర్ధనగిరిలో మాట్లాడుతున్న వినయ్‌కృష్ణారెడ్డి

రఘునాథపల్లి/బచ్చన్నపేట/తరిగొప్పుల/చిల్పూరు, జనవరి 21 : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని 11 గ్రామాల్లో మంగళవారం ప్రజాపాలన గ్రామసభలు జరిగాయి. గోవర్ధనగిరిలో జరిగిన గ్రామసభలో వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడారు. రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రేషన్‌కార్డులు ,ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు అందిస్తామన్నారు. గ్రామసభల్లోనే లబ్ధిదారులను ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, ఎంపీడీవో శ్రీనివాసులు, మండల ప్రత్యేకాధికారి రాజేందర్‌రెడ్డి, తహసీల్దార్ మోహిన్‌ముజ్జబ, ఎస్సై దూదిమెట్ల నరేశ్ పాల్గొన్నారు. బచ్చన్నపేట మండలంలోని ఆలీంపూర్, తమ్మడపల్లి, బసిరెడ్డిపల్లి, ఇటికాలపల్లి, సాల్వాపూర్, నాగిరెడ్డిపల్లి, నారాయణపూర్‌లో మంగళవారం ప్రజాపాలన గ్రామసభలు జరిగాయి. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డు దారుల జాబితాలో తమ పేర్లు రాలేదని పలువురు పేర్కొనగా, ఈ నెల 24లోపు మళ్లీ దరఖాస్తు చేయొచ్చని అధికారులు సూచించారు. ఎంపీడీవో మల్లికార్జున్, తహసీల్దార్ ప్రకాశ్‌రావుతో పాటు మండల ప్రత్యేకాధికారి రామారావునాయక్ పాల్గొన్నారు. తరిగొప్పుల మండలంలోని అబ్దుల్‌నాగారం, బొంతగట్టునాగారం, అంకుషాపూర్, తరిగొప్పుల, జాలుబాయి తండాలో గ్రామసభలు నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల కోసం పలువురు దరఖాస్తు చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ అధికారి , తహసీల్దార్ నాగేశ్వరాచారీ, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, పాఠశాల హెచ్ఎం అనిల్‌కుమార్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేందర్ పాల్గొన్నారు. చిల్పూరు మండలం వంగాలపల్లిలో మంగళవారం ప్రజాపాలన నిర్వహించగా ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి వినయ్‌కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ హాజరై మాట్లాడారు. సంక్షేమ పథ కాలకు సంబంధించి అర్హుల పేర్లు జాబితాలో రాకుంటే మళ్లీ దరఖాస్తు చేయాలని సూచించారు. అనంతరం మండలంలోని వెంకటాద్రిపేట, నష్కల్‌లో నిర్వహించిన గ్రామ సభల్లో డీపీవో నాగపురి స్వరూపారాణి, మండల స్పెషల్ ఆఫీసర్ మాధవీలత, తహసీల్దార్ సరస్వతి, ఎస్సై నవీన్ కుమార్ పాల్గొన్నారు.

గ్రామ సభలు పూర్తయిన తర్వాతే తుది జాబితా

జనగామ చౌరస్తా, జనవరి 21 : జిల్లాలో ప్రజాపాలన గ్రామ/వార్డు సభలు పూర్తయిన తర్వాతే సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల తుది జాబితాను ప్రకటిస్తామని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మంగళవారం కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్‌తో కలిసి జూమ్ మీట్ ద్వారా సమీక్షించారు. గ్రామసభల నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యంగా ఉండొద్దన్నారు. సభకు హాజరయ్యే ప్రజల కోసం టెంట్, కుర్చీలు, బల్లలు, తివాచీలు, తాగునీరుతో పాటు కొత్తగా దరఖాస్తులు స్వీకరించడానికి ప్రత్యేక హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని సూచించారు. సమయానికి అనుగుణంగా సభలు నిర్వహించాలని ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతరం కొనసాగుతుందని, ప్రజలెవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో మాధురీ షా, ఆర్డీవోలు గోపీరామ్, వెంకన్న, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బాలికను కిడ్నాప్ చేసిన నిందితుడి రిమాండ్

రఘునాథపల్లి, జనవరి 21: మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిని స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ భీమ్ శర్మ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారని స్థానిక ఎస్సై దూదిమెట్ల నరేశ్‌యాదవ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ధరావత్ సందీప్ అనే నిందితుడు బాలికను కిడ్నాప్ చేయడంతో పాటు లైంగికదాడికి పాల్పడిన కేసులో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఐదేళ్ల బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన మొగిలి రాఖేశ్‌పై పోక్సోకేసు నమోదైంది. నిందితుడిని జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారని పోలీసులు తెలిపారు.

నిరసనల మధ్య అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభం


అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్న స్వరూపారాణి

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 21 : డివిజన్ కేంద్రంలోని 16 వార్డులో అండర్ డ్రైనేజీ పనులను అధికారులు మంగళవారం ప్రారంభించగా, వార్డు ప్రజలు అడ్డుకున్నారు. ఇక్కడ కొంతకాలంగా మురుగునీరు నిలుస్తుండడంతో శాశ్వత పరిష్కారానికి రూ.8 లక్షలతో 200 మీటర్ల అండర్ డ్రైనేజీకి మండల పరిషత్, గ్రామ పంచాయతీ నిధులతో ప్రొసీడింగ్ ఇచ్చారు. మంగళవారం ఈ పనులను డీపీవో స్వరూపారాణి, స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవో డీఎస్.వెంకన్న, ఎంపీడీవో విజయశ్రీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రజిత, పంచాయతీ కార్యదర్శి లింగయ్య ప్రారంభించేందుకు వచ్చారు. అండర్ డ్రైనేజీ కొన్ని ఇళ్లకు నష్టం వాటిల్లుందని స్థానికులు తెలి పి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా అధికారు లు మాట్లాడు తూ ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ఇక్కడికి వచ్చి స్థానికులకు వివరిస్తారని తెలిపారు. టెక్నికల్‌గా ఇబ్బందులు లేకుండా డ్రైనేజీ పనులు పూర్తి చేసి సమస్య లేకుండా చేస్తారని వివరించారు.